విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

శుక్రవారం 5 జూలై 2024

8 పేజీలు

ఎదురు చూపు

❑ఉచిత ఇసుక విధానంపై ఎన్నో ఆశలు

❑ఇప్పటికే కుదేలైన నిర్మాణ రంగం

❑కొత్త విధానంపై తహతహలాడుతున్న కూలీలు

❑నిర్మాణరంగంపై ఆధారంగా వేలాది కుటుంబాలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పేదోడు సొంతింటికల సాకారం చేసుకోవాలంటే ఇసుక ఎంతో అవసరం. ఇసుక అందుబాటులో ఉంటే దానిపై ఇటుక, సిమెంటు, స్టీల్ సామన్ల ధరలు కూడా తగ్గుతాయి. తద్వారా నిర్మాణ రంగం పరుగులు తీస్తోంది. నిర్మాణ రంగంపై ఆధారపడ్డ వేలాదిమంది కూలీలకు జీవనాధారం దొరుకుతుంది. గత ఐదు సంవత్సరాల్లో ఇసుక అందుబాటులో లేకపోవడంతో రాష్ట్రంలో నిర్మాణ రంగం కుదేలైంది. దానిపై ఆధారపడ్డ లక్షలాది మంది కుటుంబాలు ఆర్ధికంగా చిక్కిపోయారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఎన్నికల ముందు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు చంద్రబాబు నాయుడు గత రెండు రోజుల క్రితం ఉచిత ఇసుక విధానంపై అధికారులతో సమీక్షించి రాష్ట్రంలో కొత్త ఉచిత ఇసుక విధానం త్వరలో అమల్లోకి తీసుకొస్తామని ప్రకటించారు. దీంతో నిర్మాణ రంగం కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంటే దానికనుగుణంగా నిర్మాణరంగం వేగం పెరుగుతుంది. దీంతో ఎంతో మందికి

ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. అంతే కాకుండా సిమెంటు, ఇసుక, కర్ర, ఇతరత్రా సామగ్రికి సంబంధించి పరిశ్రమలు కూడా పురోభివృద్ధి జరుగుతుంది. తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అలాంటి ఇసుక విధానంపై లక్షలాది మంది ప్రజలు ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ

మిగతా 2 లో ...

బాపట్ల జిల్లాను అభివృద్ధి చేద్దాం

నూతన కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాను మరింత అభివృద్ధిలోకి తీసుకువెళ్లడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు కలిసి పని చేద్దామని నూతన కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ గా వెంకట మురళి కలెక్టరేట్‌లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ చామకూరి శ్రీధర్ నుండి చార్జ్ తీసు కున్నారు. కలెక్టరేట్‌లో మేళ తాళాలతో ఆయనకు ఘన ఆహ్వానం లభించింది. అనంతరం ప్రజలనుద్దేశించి మీడియాతో ఆయన మాట్లాడారు.అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందేలా కృషి చేస్తానని జిల్లా నూతన కలెక్టర్ తెలిపారు. నిజాయితీ, బాధ్యతతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ చేరువయ్యేలా చూడాలన్నారు. అనంతరం నూతన కలెక్టర్ వెంకట మురళిని అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధి కారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు, దుశాలువలతో ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో

సీట్లు భర్తీ చేయాలి

❍ వసతిగృహాల్లో పరిశుభ్రత పాటించాలి

❍విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

❍మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్రవ్యాప్తంగా బాలయోగి గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఎంపీసీ, బైపీసీ, సీఈసీ ఇంటర్మీడియట్ సీట్లు వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అధికారులను ఆదేశించారు. బాలయోగి గురుకుల పాఠశాల అధికారులు, ప్రిన్సిపాళ్లతో గురువారం నాడు ఒంగోలులో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో మిగిలి పోయిన ఎంపీసీ, బైపీసీ సీట్లు వెంటనే భర్తీ చేయాలని అవసరమైతే కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. గురుకులాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వసతి గృహాల్లో విద్యార్థులకు లభ్యమవుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని త్వరలోనే సోలార్ ద్వారా వేడి నీళ్ల సౌకర్యం కల్పిస్తామని మంత్రి తెలిపారు.

ప్లాస్టిక్ కవర్లను నిషేధించండి

మానవత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు

2లో

ముందస్తు సమయం ఇవ్వకుండానే

దుకాణాల తొలగింపు

◆ కొన్ని ధ్వంసం

◆ అధికారులపై చిరు వ్యాపారులు అగ్రహం

విశాలాంధ్ర-కనిగిరి : పట్టణంలో రహదారి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ పై చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించే వారిపై మున్సిపల్ అధికారులు, పోలీసులు ప్రతాపం చెప్పారు. బుధవారం రోజున కనీస సమాచారం లేకుండా చిరు వ్యాపారుల దుకాణాల తరలించే ప్రక్రియ కక్ష సాధింపుగా సాగింది. పామూరు బస్టాండ్ లోని కనిగిరి కమ్యూనిటీ వైద్యశాల వద్ద ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పూర్తిస్థాయిలో సమయం ఇవ్వకుండానే దుకాణాలు తొలగించడంతో చిరు వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మరి కొన్నింటిని పోలీసులు దగ్గరుండి జెసిబితో ధ్వంసం చేయించడంతో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. ముందస్తు సమాచారం లేకుండా దుకాణాలను ధ్వంసం చేయటంతో కడుపుమంటతో అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. తొలుత కనిగిరి పట్టణంలోని చెప్పుల బజార్లో ఉన్న

దుకాణాల తొలగించాలని యజమానులకు సచివాలయం సిబ్బంది చెప్పిన దుకాణాల యజమానులు ప్రత్యామ్నాయం చూపించి తొలగించాలని అధికారులు కోరారు. మరుసటి రోజు అధికారులు దుకాణాలను తొలగించే క్రమంలో రోడ్డుపై బైఠాయించి జెసిబిలను అడ్డుకున్నారు. పామూరు బస్టాండు వైద్యశాల వద్ద ఉన్న దుకాణాలకు తొలుత అధికారులు ఖాళీ చేయమని చెప్పిన తర్వాత కొంత సమయం ఉందని చెప్పటంతో చిరు వ్యాపారులు ఊరట చెందారు. బుధవారం రోజున చెప్పుల బజార్లో దుకాణాల తొలగింపు ప్రక్రియ జరుగుతున్న క్రమంలో ఒక్కసారిగా పామూరు బస్టాండ్ లోని కమ్యూనిటీ వైద్యశాలకు ఆనుకొని ఉన్న దుకాణాలు కూడా ఖాళీ చేయాలని అధికారులు చిరు వ్యాపారులకు హుకుం జారీ చేశారు. దీంతో చేసేదేమీ లేక చిరు

మిగతా2లో

ప్లాస్టిక్ కవర్లను నిషేధించండి

విశాలాంధ్ర-మార్కాపురం : పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లగేజీ (జూట్ లేక క్లాత్)సంచులను స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు రీడింగ్ రూమ్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఐ బాలసుబ్బారావుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రీడింగ్ రూమ్ లో పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల ప్రజల అనారోగ్యానికి గురి కావడంతో పాటు పర్యావరణానికి పెను ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. మనం వినియోగించిన ప్లాస్టిక్ కవర్లు వ్యర్థ పదార్థంగా భూమిపై వేయడం వల్ల ఆ ప్రదేశంలో మొక్కలు మొలకెత్తవని ఆందోళన వ్యక్తం చేశారు. మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సేవా కార్యక్రమాలను ఒకవైపు కొనసాగిస్తూనే మరోవైపు పర్యావరణాన్ని పెంపొందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని సంస్థ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్కె ఇస్మాయిల్, ఎస్వికే నిలయం సొసైటీ ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, కోశాధికారి పి. మల్లికార్జునరావు, సభ్యులు గొంట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎదురు చూపు

(మొదటిపేజీ తరువాయి)

నిర్మాణాల్లో కూడా వేగం పెరగాలంటే ఇసుక అవసరం. ఇసుక వలన రహదారులు, రోడ్లు వేయడానికి, కల్వర్టులు నిర్మించడానికి ఇసుక అవసరం. ఇసుక లేకుంటే నిర్మాణాలు సాగవు. దీనిపై ఆధారపడ్డ సిమెంటు వ్యాపారులు ఇనుము ఇతరత్రా అవసరాలన్నింటితో ఇసుక ముడిపడివుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణరంగ కార్మికుల దగ్గర నుంచి భవన నిర్మాణాలు కూడా ఆగిపోయాయి. అంతేకాకుండా రహదారులు నిర్మాణం, ప్రాజెక్టుల నిర్మాణాలు, మరమ్మతులు ఒకటేమిటి సిమెంట్‌తో జరగాల్సిన ప్రతి పని ఆగిపోతుంది. అందుకని ఇసుకనేది చాలా అవసరం. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా కొలువు దీరిన తరువాత ఇసుకపైనే చంద్రబాబు నాయుడు ఇసుకపైనే చర్చించారు. గతంలో ఒక ట్రాక్టర్ ఇసుక ఐదు నుంచి ఆరు వేల వరకు పలికింది. అదే టిప్పర్ అయితే 30 నుంచి 40 వేల వరకు ధర పలికింది. సామాన్యులు అంత ధరపెట్టి ఇసుకను కొనలేక పేదల సొంతింటి కల కూడా నిలిచిపోయింది. ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణరంగం ఒక్కసారిగా ఆగిపోవడంతో దానికి అనుబంధంగా ఉన్న సిమెంటు, స్టీల్ పరిశ్రమలు కూడా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం ఇసుక ఉచిత పాలసీని త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని, దీనిపై ఉన్నతస్థాయి అధికారులు అధ్యయనం చేస్తున్నారని ప్రకటించారు. రేవులతో పాటు డంపింగ్‌యార్డులో ఉన్న ఇసుకను కేవలం డంప్ చేసేందుకు కూలీల ధర, ట్రాన్స్‌పోర్టు ధర ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. దీంతో జిల్లాలోని సామాన్య ప్రజల నుంచి భవన నిర్మాణ కార్మికుల వరకు ఇసుక విధానంపై ఎంతగానో ఎదురు చూస్తుంది. వీలైన త్వరగా ప్రభుత్వం ప్రజలకు ఇసుకను సరఫరా చేయగలిగితే ప్రభుత్వం పట్ల సానుకూలత, హర్షం వ్యక్తమయ్యే అవకాశం ఉంది. ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ రాజకీయ పార్టీలు కూడా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇసుకను ఉచితం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇసుక పాలసీపై ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు

కారు-ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంభం : కారు ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం కంభం పట్టణంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే అనంతపురం అమరావతి జాతీయ రహదారిపై కందులాపురం గ్రామానికి చెందిన సోముల వెంకటరెడ్డి (45) మార్కాపురం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కంభం పాలిటెక్నిక్ కాలేజీ వద్ద మార్కాపురం నుండి కంభం వైపు వస్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళ్తున్న మార్కాపురం సబ్ కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించి క్షతగాత్రులను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

ముందస్తు సమయం ఇవ్వకుండానే

దుకాణాల తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారులు గగ్గోలు పెట్టారు.మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, పోలీసులు కలిసి బలవంతంగా సమయం ఇవ్వకుండానే దుకాణాలు ఖాళీ చేయిస్తూ మరికొన్నింటిని దగ్గరుండి ధ్వంసం చేయించారు. దీంతో చిరు వ్యాపారులు ఉక్రోషంతో అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. అధికారులు, పోలీసులు సమయం ఇవ్వకుండానే జులుం ప్రదర్శించి చిరు వ్యాపారులపై ఉక్కు పాదం మోపటం సమంజసం కాదని ప్రజలు సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఓ డివిజన్ స్థాయి పోలీస్ అధికారి దుకాణాల తొలగించే ప్రక్రియలో చిరు వ్యాపారుల ఆందోళనను నియంత్రించేందుకు స్థానిక సర్కిల్ పోలీసులతో పాటు ప్రత్యేక భద్రత దళాలను ముందస్తుగా పూర్తిస్థాయిలో పిలిపించారు. చిరు వ్యాపారుల దుకాణాల ఖాళీ చేసే ప్రక్రియ రెండు దఫాలుగా పెట్టుకుంటే కుదరదని, పోలీస్ ప్రొటెక్షన్ మరల రప్పించడం ఇబ్బందని చెప్పడంతోనే .. మున్సిపల్ అధికారులు ఒకేసారి కనిగిరి పట్టణంలో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారులు మాత్రం కనిగిరి అభివృద్ధికి సహకరిస్తామని .. కానీ ముందస్తు సమయం ఇవ్వకుండానే దుకాణాల్లో ఉన్న వస్తువులను ధ్వంసం చేసి దుకాణాలను జెసిబి తో తొలగించడంతో కలత చెందారు. వేల రూపాయలు పెట్టి దుకాణాలను చేయించుకున్న వ్యాపారులు ధ్వంసం కావడంతో చివరకు తొక్కు

ఇనుముకు అమ్ముకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పోలీసులు దుందుడుగు చర్యలను కట్టి పెట్టాలని లేకుంటే భవిష్యత్తులో ప్రజల ఉసురుతో పాటు శాపనార్థాలు తినాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

‘నీట్’ లీకేజీపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-కనిగిరి : దేశంలో ఇటీవల జరిగిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం కేజీ టు పీజీ వరకు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ భాగంగా కనిగిరిలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘాలు విద్యా సంస్థలను మూయించి బంద్ ను పాటించారు. కనిగిరిలో ముందస్తు ప్రైవేట్ విద్యా సంస్థలు సెలవు ఇచ్చారు. విద్యార్థి సంఘాలు ప్రభుత్వ పాఠశాలలో ముందు ఆందోళన చేసి విద్యార్థులను పాఠశాల నుంచి బయటకు పంపించారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన నీట్ పరీక్షల అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు సయ్యద్ ఇఫ్రాజ్ ,జి.సురేష్ ,తాహిద్ ఎఫ్ రాజ్. తాయిద్ వాసు. నాయబ్ చైతన్య అభిషిక్త ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో....

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలో ఎస్ఎఫ్ఐ చేపట్టిన బంధు ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. బందులో భాగంగా జిల్లా ఉపాధ్యక్షుడు జి. దేవదాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే విద్యార్థి సంఘాల బందలో భాగంగా చీమకుర్తిలోని అన్ని విద్యా సంస్థలను తిరిగి మూపించిన తరవాత జూనియర్ కాలేజి నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ.జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవరాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయి. దేశానికి డాక్టర్లను అందించే నీట్ పరీక్ష పేపరు అమ్మకం కొనుగోలు జరగడం దుర్మార్గమైన విషయం. సుప్రీంకోర్టు హైకోర్టు లో కేసులు వేశారు. అయినా ప్రభుత్వం నుండి సరైన స్పందన రాకపోవడంతో జూలై 4న దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ.జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవరాజు మండల నాయకులు ఎస్.కె. నాగుల్ మీరా, ఎన్. బ్రహ్మయ్య, దుర్గరావు, ఇత్తడి శ్రీకాంత్, మహేంద్ర,గణేష్, ఎస్.కె.షరీఫ్ పాల్గొన్నారు.

దాతల చేయూత హర్షణీయం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత హర్షణీయమని మండల విద్యాశాఖాధికారి జె ప్రసాద్‌రావు అన్నారు. మండలంలో చింతపూడి నాగులవరం, కోమిడిగుంట్ల, పెదరాజుపాలెం ఎంపీపీఎస్ పాఠశాలకు మండలంలోని నాగులవరం గ్రామానికి చెందిన గుంటెమడుగు శ్రీనివాసవర్మ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, జామెంట్రీ బాక్సులు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు అందించిన శ్రీనివాసవర్మను మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు

శ్రీనివాసరావును ఎస్‌కె రియాజ్‌బాషా, వీరాంజనేయులు, షేక్ పాదుషా, ఎం కిరణ్‌కుమార్, వెంగయ్య, టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు రమేష్, ఎన్‌సి మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, ఎంఈఓ-2 జి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. కనిగిరి కమ్యూనిటీ వైద్యశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కమ్యూనిటీ వైద్యశాలలో వైద్య సిబ్బందితో పాటు డయాలసిస్ సెంటర్లో అదనపు గదులు ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యశాలను వంద పడకలు చేయటంతో పాటు పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

కొత్తచట్టాలపై అవగాహన ఉండాలి

-న్యాయమూర్తి కె. భారత్ చంద్ర

విశాలాంధ్ర-కనిగిరి : జూలై ఒకటి నుంచి అమలులోనికి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలిగివుండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కనిగిరి కోర్టు న్యాయమూర్తి, కె.భరత్ చంద్ర అన్నారు. బుధవారం కనిగిరి కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమంలో జడ్జి పాల్గొని మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్‌లోని చేర్పులను,పాత చట్టాల్లో ఉంచిన సెక్షన్లను న్యాయవాదులు పూర్తిగా అవగాహన చేసుకోవాలని చెప్పారు. బాధితుల హక్కుల పరిరక్షణ, సమర్థవంతంగా విచారణ నిర్వహణకు కొత్తచట్టాలు ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్‌పితో పాటు కోర్టు పరిధిలోని 25 మంది పోలీస్ అధికారులు,30 మంది బార్ అసోసియేషన్ సభ్యులు,పారా లీగల్ వాలంటీర్లు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనా సేకరణ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని 14 రైతు సేవా కేంద్రాల పరిధిలో ఈ ఏడాది 584 మట్టి నమూనాలను సేకరిస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. పంట భూముల్లో నత్రజని, భాస్వరం, పొటాష్ మరియు సూక్ష్మ పోషకాలైన జింక్, బోరాన్, మెగ్నీషియం ఏ మేర లభ్యత ఉందో తెలుసుకుని ఆ మేరకు ఎరువులు ఎంత మోతాదులో తెలుసుకునేందుకు మట్టి పరీక్షలు తప్పని సరి అన్నారు. విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు వాడకుండా నేలలో సహజ సిద్ధంగా ఉండే పోషకాలను మట్టి పరీక్షల గుర్తించి పంటలు వేసుకుంటే సాగు ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు పొందవచ్చని ఏఓ తెలిపారు. ఆయా గ్రామాల ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు

-విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు- ఒంగోలు మధ్య జాతీయ రహదారి 216కు ఆ రహదారి పర్యవేక్షక సిబ్బంది తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టా రు. ప్రాణాలు పోతున్నాయి శీర్షికన ఇటీవల విశాలాంధ్రలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన సిబ్బంది గాడులో తాత్కాలికంగా కాంక్రీటు వేసి మరమ్మతులు చేశారు. ఇక రహదారిపై వీధి దీపాలు కూడా తాత్కాలికంగా మరమ్మతులు ప్రారంభించారు. పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

వద్దిమడుగులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని మద్దిమడుగు గ్రామంలో ఊర్మిళ ట్రస్ట్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఊర్మిళ హాస్పిటల్ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ ఊర్మిళ 85 మందికి ఆరోగ్యపరీక్షలు నిర్వ హించారు. 20 మంది గర్భవతులకుప్రత్యేక పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వద్దిమడుగు సర్పంచి పిన్నెక పిచ్చయ్య, ఎంపిటిసి సభ్యులు చక్కెర వెలుగొండయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యద్దనపూడి చిన్న విలియం ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్ విత్తనాలు సిద్ధం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వం సబ్సిడీపై అందివ్వనున్న ఖరీఫ్ సీజన్ సబ్సిడీ 2024 సంబంధించిన కంది విత్తనాలను 33శాతం సబ్సిడీపై ఇచ్చేందుకు సిద్ధం చేశామని వ్యవసాయ అధికారి రంగా కృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఖరీఫ్ పంటపై ఒక ఎకరాకి నాలుగు కిలోల చొప్పున ఒక రైతుకి ఐదు ఎకరాలకు సబ్సిడీపై కంది విత్తనాలను సిద్ధం చేశామని కందులు క్వింటా 13980 రూపాయలు కాగా సబ్సిడీపై రూ.4194 రైతు కట్టాలని రూ.9786 ఉంటుందని మీ గ్రామంలోని వి ఏఏ ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకొని నగదు చెల్లించాలని ఈ క్రమంలో భూసార పరీక్షలు కూడా పూర్తి చేసుకొని, రసాయన ఎరువులు వాడకన్ని తగ్గించుకోవాలని ఆయన రైతులను కోరారు.

నీలి నాలుక వ్యాధి నివారణకు టీకాలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గొర్రెల్లో వచ్చే నీలి నాలుక వ్యాధిపై గొర్రెల పెంపకందారులు అవగాహన కలిగి ఉండాలని పశుసంవర్ధకశాఖ జేడీఏ బేబీరాణి సూచించారు. గురువారం ఆమె మండలంలోని చదవలవాడ గ్రామంలో గొర్రెల పెంపకందారులతో అవగాహన కల్పించారు. వ్యాధి నివారణకు టీకాలు వేశారు. సన్నజీవాల్లో వచ్చే వివిధ వ్యాధులు వాటి నివారణ పద్ధతుల గురించి పెంపకందారులకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక గొర్రెల పోషకులు పాల్గొన్నారు.

ప్రక్కజిల్లాలకు తరలిపోతున్న ప్రభుత్వ భూములు

- అక్రమార్కులకు

ఆదాయవనరుగా మారిన అసైన్డ్ భూములు

- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలో ప్రభుత్వ భూములు పక్క జిల్లాలకు తరలిపోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా కొంతమంది అక్రమార్కులకు అసైన్డ్ భూములు ఆదాయవనరుగా మారాయన్నది వాస్తవంగా కన్పిస్తోంది. ముఖ్యంగా మండలంలోని శతకోడు రెవెన్యూపరిధిలోని వందలాది ఎకరాలు ప్రభుత్వ, అసైన్డ్ భూములను పక్కజిల్లాలకు చెందిన భూసాములు ఆక్రమించుకొని సాగుచేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు వారికేమీ తెలియదన్నట్లుగా చోద్యం చూస్తుండడం గమనార్హం. శతకోడు శివాలయం సమీపంలో సుమారు70 నుండి 80 ఎకరాల ప్రభుత్వ మరియు అసైన్డ్ భూమిని గుంటూరుకు చెందిన వారు మల్బరవేప సోబాబుల్ చెట్లను సాగుచేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే అదే ప్రాంతంలో మరొకవైపు సుమారు 40 నుండి 50 ఎకరాలలో జామాయిల్ చెట్లను క్రిష్ణాజిల్లాకు చెందిన మరికొంతమంది సాగుచేస్తున్నారు అయినప్పటికీ అక్రమార్కులనుండి ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను కాపాడాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు గతంలో ఇక్కడ తహసీల్దార్ గా విధులు నిర్వహించిన కె. దాసు సదరు భూములను సందర్శించి ఆక్రమణలకు గురైన భూములను స్వాధీనం చేసుకొని అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ఇంతవరకు అలాంటి చర్యలేమి లేకపోటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒక్కొక్క కుటుంబం ఐదు ఎకరముల లోపే అసైన్డ్ భూమి కలిగి ఉండాలని నిబంధనలు చెబుతున్నప్పటికీ ఒక్కొక్కరు అన్ని ఎకరాల అసైన్డ్ భూమిని సాగుచేస్తుంటే అదికూడా వేరే జిల్లాలకు చెందిన వారు సాగుచేస్తుంటే అధికారులు ఏమి చేసుగున్నారో అది వారికే తెలియాలి. అంతే కాకుండా మండల కేంద్రమైన పుల్లలచెరువుకు చెందిన ఒక మండలస్థాయి మాజీ ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యులందరి పేరుమీద సుమారు 40 నుండి 50 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా ఆన్‌లైన్ చేశారన్న ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. అందువలన ఉన్నతాధికారులు ఈ భూ అక్రమణలపై దృష్టి సారించి విచారణ చేపించి అక్రమార్కులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

విత్తన శుద్ధి చేయాలి: ఫారూక్

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు ఖరీఫ్ లోసాగు చేయు పంట లకు విత్తన శుద్ధి చేయడం వలన మరింత దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. స్థానిక రైతు సేవ కేంద్రంలో రైతులకు గురువారం విత్తనోత్పత్తి , సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో ప్రభుత్వమే బిపి టి రకం విత్తనాలను ఎంపిక చేసి 30 మంది రైతులకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో చేపట్టవలసిన విత్తన శుద్ధి, నారుమడి యాజమాన్యం, పొలం తయారీ చేయవలసిన విధానాన్ని రైతులకు వివరించారు. వరి విత్తనం నారుమడులలో చల్లే ముందు సూడోమోనాస్ జీవ శిలీంద్ర నాశని ఒక కేజీ విత్తనానికి 10 గ్రాముల చొప్పున పట్టించి చల్లుకోవడం (లేదా) కార్బ0 నైజం 50 శాతం పొడి ముందు ఒక కేజీ విత్తనానికి మూడు గ్రాముల చొప్పున కలిపి చల్లుకోవాలని తెలియజేశారు. విత్తన శుద్ధి చేసుకోవడం వలన నారుమడి దశలో వచ్చే చీడపీడలను కొంతవరకు తగ్గించు కోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఏఏ శోభారాణి, బాల వెంకటయ్య, ఎంపీఈవో రజాక్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళకు ట్రైసైకిల్ పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : కోమరోలు మండలం బాదినేనిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఒంటరి మహిళకు సానేబోయిన లక్ష్మమ్మ (53) పుట్టకతో పోలియో వ్యాధితో నడవలేని స్థితిలో ఉంది. అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను కొమరోలు మండలం మాజీ ఎంపీటీసీ ముత్తముల సంజీవరెడ్డి సోషల్ మీడియాలో చూసి ఈమె యొక్క పరిస్థితిని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వేంకటేశ్వర్లు దృష్టికి తీసుకువచ్చారు. వీరికి వికలాంగుల సర్టిఫికేట్ 90శాతం ఉన్నపటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయసహకరాలు లేవు. గతంలో ఈమెకు ఫించన్ వచ్చేది. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక పింఛన్ తొలగించారన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రార్ధించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీమ్ సభ్యుల సహకారంతో ట్రై సైకిల్ పంపిణీ చేస్తాం అలాగే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి ఒంటరి మహిళ సానేబోయిన లక్ష్మి పరిస్థితి తీసుకెళ్ళి వికలాంగుల ఫించన్ మంజూరు అయ్యేలా కృషి చేస్తాను అని గతంలో హామీ ఇవ్వటం జరిగింది. గురువారం వికలాంగురాలు నివసించే గ్రామానికీ వెళ్లి బోనేని వేంకటేశ్వర్లు అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీం సభ్యుల సహకారంతో ట్రై సైకిల్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీమ్ సభ్యుల అందరికీ బాధితురాలు, గ్రామస్తులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ సెక్రటరీ పందనబోయిన భూపాల్, సభ్యులు గొడి ఓబుల్ రెడ్డి, బిజ్జాల తిరుమలరెడ్డి, ఎల్లారెడ్డి ,బాలిరెడ్డి,రాజారెడ్డి, పొందు, నాగేశ్వర రెడ్డి, లక్ష్మి రంగారెడ్డి, ఆంజనేయులు, దివ్యా హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో కేకను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇండ్లా వెంకటసత్యం, టీడీపీ నాయకులు నాగిశెట్టి చినమాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, పునుగుపాటి రవికుమార్, ఆర్‌కె పలి, మోహన్‌రెడ్డి, మాల్యాద్రి, నారాయణరావు, శేఖర్, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, రాజు, వెంకటనారాయణ, గురుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల

విద్యార్థులపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : భవిత స్కూల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని భవిత స్కూల్స్ జిల్లా అధికారి ఎం రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ హెచ్ డబ్ల్యు పాఠశాలను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత విద్యార్థులకు ఆట పాటలతో కూడిన విద్యను బోధించాలన్నారు. ప్రభుత్వ అందిస్తున్న పుస్తకాలను విద్యార్థులకు అందించారు. పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించి ఎంఈఓ జె సుబ్బారావు, కె వెంకటేశ్వర్లు లను పాఠశాలల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డు లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శారద, ఐ ఈ ఆర్ టి ఎస్ కోటేశ్వరరావు, సీఆర్పీలు జి మరియమ్మ, ఎన్ వాణి, ఎస్ కే చిన్న కాసిం, ఎల్ కోటి సాహెబ్, టి ఈశ్వరరావు, వి శాంతి, ఎస్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి,పింగళికి నివాళులు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగరపంచాయతి కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకి వ్యతిరేకంగా పోరాడిన పోరాట యోధుడు అల్లూరి అని కొనియాడారు. మనం జాతీయ పతకం రూపకర్త పింగలి వెంకయ్య రూపశిల్పి అని అన్నారు. నారపుశెట్టి నారపుశెట్టి పిచ్చయ్య కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి కలెక్టర్‌గా ఇడమకల్లు వాసి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం ఎడమ కల్లు గ్రామానికి చెందిన చలిజా ముల కాశమ్మ వెంకటయ్యల కుమారుడు చలి జాముల వెంకటేశ్వర్ తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రిని చంద్రబాబు నాయుడును పుష్ప గుచ్ఛం అందజేశారు. వారిది స్థానికంగా రాజకీయ అను భవం గల కుటుంబం తల్లి చలిజాముల కాశమ్మ జడ్పీటీసీగా 2001 నుంచి 2006 వరకు విధులు నిర్వహించారు. తండ్రి వెంకటయ్య గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. వెంకటేశ్వర్ బాల్యం నుంచి గుంటూరు విశాఖపట్నంలో చదువుకున్నారు. 2016 ఐఏఎస్‌కు ఎంపిక అనంతపురం శిక్షణ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. అనంతరం వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఈయన ఇటీవల జరిగిన బదిలీల్లో తిరుపతి కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిన్న పల్లెకు చెందిన వ్యక్తి కలెక్టర్ కావడం ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా అల్లూరి జయంతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : స్వాతంత్ర సమర యోధుడు బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి నిలబడిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కళాశాలల డీన్స్ డాక్టర్ సున్నా త్రిమూర్తులు డాక్టర్ పి వీరన్న గౌడ్‌లు అన్నారు. గురువారం కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ సున్నా త్రిమూర్తులు, ఉద్యాన కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్,ఆఫీసు వ్యవహారాల ఇంచార్జీ డాక్టర్ బి కుమీర,అధ్యాపకులు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

'నీట్'పై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-పామూరు : నీట్ పరీక్షలకు సమగ్రంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని దేశవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా మండల కేంద్ర మైన పామూరులో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సంపూర్ణంగా బందుకు సహకరించాయి. సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు భారత విద్యార్థి ఫెడరేషన్ మాజీ జిల్లా నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ అల్లభక్షు కే శంకర్ నవీన్ నరేష్ రాజేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పౌర సరఫరాల గిడ్డంగి హమాలి మృతి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక పౌర సరఫరాల గిడ్డంగిలో హమాలిగా పని చేసిన పొన్నెబోయిన గురవయ్య (36) గత కొంత కాలం అనారోగ్యంతో బాధ పడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. గురవయ్య మట్టి ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేలు, యూనియన్ తరుపున రూ.10 వేల నగదును హమాలీ మేస్త్రీ గుడిమెట్ల ఆదాము మృతుని భార్యకు అందజేసి యూనియన్ తరుపున సంతాపం తెలియజేశారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

విశాలాంధ్ర-ఒంగోలు: నీట్,నెట్ పరీక్ష పేపర్ల లీకేజ్‌లను నిరసిస్తూ దేశవ్యాపిత విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా జిల్లాలో గురువారం నిర్వహించిన బంద్ విజయవంతమయ్యింది. బంద్ విజయవంతం చేయాలంటూ ఈ పాటికే అన్ని మండల కేంద్రాల్లో వాల్ పోస్టర్‌లు,నదస్సుల ద్వారా ప్రచారం చేయటం జరిగింది. అన్ని విద్యాసంస్థలకు నోటీసులు ఇచ్చి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బంద్‌కు ప్రయివేటు విద్యాసంస్థల యూనియన్ మద్దతు తెలిపింది. ముందుగానే విద్యాసంస్థలకు సెలవు ప్రకటించి బంద్‌కు మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమం ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎఐవైఎఫ్, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొని నాయకత్వం వహించారు. జిల్లా కేంద్రమైన ఒంగోలుతో పాటుగా మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, ఎర్రగొండ పాలెం, కంభం, బెస్తవారిపేట, చీమకుర్తి, పామూరు, నాగులుప్పలపాడు, దోర్నాల, కొత్తపట్నం, కొండపితో పాటుగా అన్ని ప్రాంతాలలో బంద్ విజయవంతమైంది.

ఒంగోలులో..

ఒంగోలులో అన్ని ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడ్డాయి. ప్రైవేటు విద్యాసంస్థలు ముందస్తుగానే విద్యాసంస్థలకు సెలవు ప్రకటించగా, ప్రభుత్వ రంగ విద్యాసంస్థలను విద్యార్థి సంఘ నాయకులు మూతవేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పేపర్ లీకేజ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎన్‌టిఎ సంస్థను వెంటనే రద్దు చేయాలని ,నీట్ పరీక్షా బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయాలని డిమాండ్ చేశారు.

నాగులుప్పలపాడులో....

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నీట్ ప్రవేశ పరీక్షల్లో అక్రమాలను అరికట్టాలని, విద్యార్థి సంఘాలు నిర్వహించిన బంద్ విజయవంతం అయ్యింది. ఈ ఏడాది ప్రవేశ పరీక్ష లీకులకు సంబంధించి అక్రమాలకు పాల్పడిన దోషులను శిక్షించాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు అత్తంటే కుమార్ రాజా డిమాండ్ చేశారు. ఈ బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు సంఘీ భావం తెలిపి స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు.

ఆక్స్ ఫర్డ్ వద్ద హైడ్రామా :-

బంద్‌కు మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు మద్దతు తెలిపినా, ఉప్పుగుండూరులోని ఆక్స్ ఫర్డ్ హస్కూల్ మాత్రం భాగస్వామ్యం కాలేదు. దీంతో విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. ఈ పద్దతి సరైనది కాదని సూచించారు. వీరికి వామపక్ష నాయకులు మద్దతు తెలిపారు. కొద్దిసేపు ఆందోళన అనంతరం పాఠశాల యాజమాన్యం విద్యార్థులను ఇళ్లకు పంపించి వేసింది.

'అల్లూరి'ని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : బ్రిటిష్ పాలకులకు ఎదిరించి స్వరాజ్య స్థాపన కోసం అసువులు బాసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను నేటి సమాజం లోని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు అన్నారు. స్వర్గీయ అల్లూరి సీత రామరాజు 126వ జయంతిని పురస్కరించుకొని ఏకేయూ కళాశాల ఆవరణలో ఎన్.ఎస్.ఎస్. యూనివర్శిటీ కోఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకేయూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటిష్ పాలకులను సమర్థవంతంగా ఎదుర్కొనడం లోను, సమస్యల పరిష్కారం లోనూ సీతారామ రాజు చూపిన ధైర్య సాహసాలు అమోఘమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంకా పలువురు వక్తలు సర్గీయ అల్లూరి సీతారామరాజు జీవిత విశేషాలను, స్వాతంత్ర పోరాట పటిమను, ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు. అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూల మాలలు వేసిన అనంతరం ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏకేయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ జి. సోమ శేఖర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల మణి, యూనివర్సిటీ ఫైనాన్స్ ఆఫీసర్ కే.వి. కృష్ణా రావు,సహాయక ఆచార్యులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్, డాక్టర్ పి.వెంకట్రావు తోబాటు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో...

విశాలాంధ్ర-ఒంగోలు: స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్ధ దేశభక్తుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మరియు పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ మహావీరుడిని ఒకసారి స్మరించుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డీపీఓ ఏఓ సులోచన, ఐటీ కోర్ సీఐ సూర్యనారాయణ, డీసీఆర్బీ సీఐ బీమా నాయక్, పిసిఆర్ సీఐ వెంకటేశ్వరరావు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమేష్ కృష్ణ, రమణ రెడ్డి, డీపీఓ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గొబ్బూరులో...

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని గొబ్బూరులో గల ఎస్ ఎస్ వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో గురువారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు విప్లవ వీరుడు మన్నెం దొర అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కళాశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఎమ్మెల్యే దామచర్లను కలిసిన కర్నూల్ రోడ్డు వ్యాపారస్తులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావుని కర్నూల్ రోడ్డు షాపు ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం వారి ఛాంబర్‌లో కలిసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు కర్నూల్ రోడ్ లోని సమస్యలను వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో నిర్వహించే కర్నూల్ రోడ్డు షాపు అసోసియేషన్ విస్తృత సమావేశానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు రోడ్డు షాపు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చేరెడ్డి లక్ష్మణ్ కుమార్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి మారెళ్ళ సుబ్బారావు. కోశాధికారి ఉన్నవ వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులు కొల్లా మధు (బుజ్జి) ఉన్నవ రామారావు ఫుడ్ ల్యాండ్ కిరణ్. గ్రంధి పార్థసారథి పలేటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అతిసార వ్యాధిని అరికడదాం: ప్రభావతిదేవి

విశాలాంధ్ర-దొనకొండ: శ్రద్ధగా జాగ్రత్తలు పాటించి అతిసార వ్యాధిని అరికడదా మంటూ హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతిదేవీ తెలిపారు. మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో అతిసార వ్యాధి నివారణ వారోత్సవాలను ఆమె గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా 0-5 ఏళ్ళలోపు చిన్నారులు ఉన్న ఇళ్ళను సందర్శించి తల్లులకు వ్యాధి లక్షణాలను వివరించారు. ఎప్పటికప్పుడు చేతులను సబ్బుతో కడుగుతూ వ్యక్తి గత శుభ్రం పాటించి నివారించవచ్చన్నారు. అదే విధంగా డెంగ్యూ దోమల వలన వచ్చు వ్యాధులను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ గ్రామంలో అంగన్‌వాడీ నాగూర్‌బీ, ఆశాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

జేసీ శ్రీధర్‌కు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా సంయుక్త కలెక్టర్‌గా చామకూరి శ్రీధర్ నిబద్ధతతో పని పనిచేసి జిల్లాలో మంచి పేరు సంపాదించుకున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకట మురళికి ఆహ్వానం, పదోన్నతిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా వెళ్తున్న చామకూరి శ్రీధర్‌కు వీడ్కోలు సభ గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్‌ను కలెక్టర్ వెంకట మురళి ఘనంగా సన్మానించారు. జిల్లా అధికారులు, ఉద్యోగులు కలిసి బహుమతులు, జ్ఞాపికలు, పుష్పమాలలు, దుశాలువలతో ఘనంగా సన్మానించారు. నూతన కలెక్టర్‌కు ఘనంగా ఆహ్వానం పలుకుతూ సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగంలో కష్టనష్టాలను ఒకేలా స్వీకరిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. మన విధి నిర్వహణలో ప్రణాళిక, లక్ష్యం ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో జవాబుదారి తనంతో ఎలా పని చేస్తామో వ్యక్తిగత జీవితానికి అంతే ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో జిల్లా సంయుక్త కలెక్టర్లుగా పని చేసే సమయంలో మంచి సత్సంబంధాలు ఉన్నాయన్నారు. పాత జ్ఞాపకాలను ఆయన మననం చేసుకున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు చిత్తశుద్ధి, నిబద్ధతతో పని చేస్తారని కితాబిచ్చారు. నైపుణ్యాలున్న వారికి సూచనలు చేస్తే పరిపాలన సులభతరం అవుతుందన్నారు. భావి జీవితం మరింత ఉన్నతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు చూపిన ప్రేమాభిమానాలు, అధికారులు, ఉద్యోగుల సహకారం ఎన్నటికీ మరువలేనని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. జిల్లా ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో బాపట్ల జిల్లా ఒకటి నుంచి మూడు స్థానాల్లో నిలిచేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి లక్ష్యం ఉండి ప్రణాళిక బద్ధంగా వెళ్లాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం సర్వారీ ఉద్యోగంలోనే ఉంటుందని, ఇష్టంతో పనిచేస్తే మనం అనుకున్న లక్ష్యాలను అధిగమించవచ్చని స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. మంచి ఆశయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. పరిపాలన వ్యవస్థలో అధికారులందరినీ సమన్వయం చేసుకోవాలన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు, ఎన్నికల సమయంలోనూ అధికారులకు చక్కగా సూచనలు చేయడం ఆయన ప్రత్యేకత అని జిల్లా అధికారులు ప్రశంసించారు. బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు, జి.రవీందర్ జి.సూర్యనారాయణరెడ్డి,హేలా షారోన్, జిల్లాఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన పూనూరు గ్రామస్తులు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామస్తులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా త్వరలో గ్రామ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈరపనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు, బట్టు శ్రీనివాసరావు, బోయపాటి హనుమంతరావు, అబ్దుల్ బాషా, ఆదియ్య, అంజయ్య, జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరునికి నివాళులు

విశాలాంధ్ర - కొరిశపాడు : మండల స్త్రీ శిశు సంక్షేమ శాఖ కేంద్ర కార్యాలయంలో గురువారం సిడిపిఓ ఏ కృష్ణ కుమారి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 167వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వాళ్లు భారతీయుల పట్ల నిరంకుశత్వానికి బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గిరిజన యోధుడికి జోహార్లు తెలుపుతూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలు కొరిశపాడు సెక్టర్ సూపర్వైజర్ కే.ఇందిర సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లెలో : మన్యం వీరుడు, స్వాతంత్ర సమర యోధుడు, అల్లూరి సీతారామరాజు 171వ జయంతి రేపల్లె మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మన్యంలో ప్రజలలో చిరస్మరణీ యుడిగా అల్లూరి సీతారామరాజు నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ విశ్వనాథ గుప్తా, వైసీపీ నాయకులు కట్ట సుబ్బారావు, మీసాల శ్రీనివాసరావు, కమిషనర్ శేషాద్రి, డిఈఈ శివరామకృష్ణ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో బంద్ జయప్రదం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నీట్ పేపర్ లీకేజికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని దేశవ్యాప్త విద్యాసంస్థలు చేస్తున్న బంద్ నిజాంపట్నంలో జయప్రదం అయింది. ఈ సందర్భంగా నిజాంపట్నం మండలం కేంద్రంలో ప్రైవేట్, ప్రభుత్వ విద్యసంస్థలని ఎస్ఎఫ్ఐ నేతలు వెళ్ళి మూసివేపించి బంద్ నిర్వహించారు. బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎన్.శివశంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. నీట్ పేపర్ లీకేజ్ వల్ల 24 లక్షలు మంది వైద్యవిద్యార్థులు భవిషత్ నష్టపోయిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో విద్యాసంస్థలని మూసివేసి ప్రవేటికరిస్తూ ప్రైవేట్ కార్పొరేట్ కాలేజిలు స్కూల్స్ ని ప్రోత్సహించటం సిగ్గుచేటని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేయాలని లేని నేపధ్యంలో భవిషత్‌లో దేశవ్యాపతంగా విద్యార్థి సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ బంద్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ చంద్, ఎన్. తారక రామ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి

విశాలాంధ్ర - రేపల్లె : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 91వ జయంతి వేడుకలను రేపల్లె పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రోశయ్య కాంస్య విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా, రాష్ట్ర గవర్నర్‌గా ఆయన అందించిన సేవలు మరువలేనివని ఆయన సేవలను స్మరించుకుంటూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలేపల్లి ఈశ్వర బాబు, ఆలపాటి వేణుగోపాలరావు, వి.రామకృష్ణ, బి.రాంబాబు, ఎన్.రామకృష్ణ, ఏ ప్రసన్న కుమార్, అన్నం సాయి వరప్రసాద్, పి మల్లికార్జున రావు జి సుబ్బారావు వేములరామకోటేశ్వరరావు, ఎం మల్లికార్జునరావు, తదితర ఆర్యవైశ్య నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర - రేపల్లె : ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ ఏపీ హంస సర్వసభ్య సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు అరవ పాల్ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు నాగవర్ధన్ అధ్యక్షతన మండల కేంద్రం రేపల్లెలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఎన్నిక గురువారం నిర్వహించారు. రేపల్లె తాలూకా యూనిట్ కార్యవర్గం కాల పరిమితి ముగియటంతో రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల ప్రకారం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ అసోసియేషన్ రేపల్లె తాలూకా ఏపీ హంస అధ్యక్షులుగా గళ్ళ చక్రధర రావు,కార్యదర్శిగా వేజెండ్ల సుభషన్ బాబు,కోశాధికారి వైవి కృష్ణయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ సారంగపాణి పబ్లిసిటీ సెక్రటరీగా పులి వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగ వర్ధన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ గుర్తింపు పొందిన మొదటి యూనియన్ తమదేనన్నారు. నిజాయతీగా సేవలందించే ఉద్యోగులను మాత్రమే ఆహ్వానిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన ఏపీ హంస రేపల్లె తాలూకా కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు నాగవర్ధన్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను తెలిపారు. పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే వేగేశనను ఎస్టీ సెల్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించి పార్లమెంట్ పరిధిలోని ఏడు స్థానాలు కూటమి అభ్యర్థులు గెలవటంపై కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా భాధ్యతలు తీసుకున్న తొలిరోజే ఎన్నికల హామీలను అమలుచేస్తూ సంతకాలు చేసారన్నారు. జూలై 1న పెంచిన వెయ్యి రూపాయలను కలుపుకొని రాష్ట్రంలో 65 లక్షల మందికి 4408 వేల కోట్ల రూపాయలను అందించారన్నారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా గుమ్మడి సంధ్యా రాణి భాధ్యతలు తీసుకున్న తొలిరోజే రాష్ట్రంలో 544 గిరిజన గురుకుల, ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం పోస్టుల భర్తీకి సంతకం చేసిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎస్టీ సెల్ నాయకులు కొమరగిరి నాగేశ్వరావు, అద్దూరి వెంకటేశ్వర్లు, ఇండ్లా శ్రీనివాసరావు నంబూరి ఏడుకొండలు, బాపట్ల బ్రహ్మయ్య, నియోజకవర్గ నాయకులు పి.వెంకటేశ్వర్లు, రాచూరి కుమార్, కందుకూరి రామకృష్ణ, సుబ్బారావు, కోమరగిరి శ్రీను, నక్కా వెంకటేశ్వరావు, ఉప్పు సుబ్రమణ్యం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో విత్తనాల పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం నందు వ్యవసాయ శాఖ అధికారులతో గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి రైతులతో కలసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులకు విత్తనాలు సీజన్ లో సకాలంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేయాలని అధికారులను తిరపతిరెడ్డి కోరడం జరిగింది. అనంతరం రైతులకు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన మరియు వ్యవసాయ శాఖ అధికారి కేవీ రమణ సమక్షంలో రైతులకు పచ్చిరొట్టి విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ.ఏవో.ఏఈఓ మరియు టీడీపీ కార్యకర్తలు మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి,కందుల వెంకట సుబ్బారెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, యలనాటి చిన్నకోటయ్య, కత్తి కిషోర్, గంట తిరుపతిరెడ్డి,గంటా హరినాద్ రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, చిన్నపరెడ్డి, రమేష్,నారాయణ మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,రైతులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే గిరిజనుల అభివృద్ధి

విశాలాంధ్ర-సింగరాయకొండ : తాళ్లూరు మండలానికి చెందిన గౌరీ శంకర్ యానాది మహిళ అభివృద్ధి సొసైటీ అధ్యక్షులు మెలికా అంజమ్మ ఆధ్వర్యంలో గురువారం పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని మల్లికార్జున నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షురాలు అంజమ్మ గిరిజన మహిళలు స్వయం ఉపాధి ద్వారానే ఆర్థికంగా ఎదుగుతారని, చిన్న తరహా కుటీర పరిశ్రమలతో వీరిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు సోడాల దుర్గా ప్రసాద్, మెలికా రామారావు,యాటగిరి తిరుపతిరావు ఉపాధ్యాయిని రమణి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరికి అధికారుల అభినందనలు

విశాలాంధ్ర - పర్చూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును స్థానిక ఏఎంసీలో గురువారం అధికారులు కలిసి పూలమొక్కలు అందించి దుశ్శాలువాతో సత్కరించారు. అభినందించిన వారిలో ఏఎంసీ ఏడీ రమేష్, కార్యదర్శి రామకృష్ణ, వ్యవసాయ అధికారులు నాగభైరు మోహనరావు, శ్రీనివాసరావు, ఏఓలు, ఉద్యానవనశాఖ అధికారులు, పోలీసు అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధులు ఉన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి జయంతి

విశాలాంధ్ర - వేమూరు : ధైర్యసాహసాలకు ప్రతీక అయిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆదర్శనీయుడని ఎంపీడీవో శేషగిరిరావు పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర సమపార్జన కోసం అల్లూరి సీతారామరాజు సాహసవంతమైన పోరాటం చేశారన్నారు. స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహా వీరుడుగా చరిత్రపుటల్లో అల్లూరి సీతారామరాజు స్థానం పొందారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఐటీఐతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తొందరగా లభిస్తాయని బాపట్ల జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి హారిక సొగంది అన్నారు. నిజాంపట్నం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో బాపట్ల జిల్లా కన్వీనర్, నిజాంపట్నం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సుధాకర బాబు ఆధ్వర్యంలో గురువారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో వివిధ కంపెనీల యాజమాన్యాలు, బాపట్ల జిల్లా ప్రైవేట్ ఐటిఐ ప్రిన్సిపాల్స్, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐల నుండి 300 మంది ట్రైనీస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఐటీఐలో ఉన్న వివిధ ట్రేడ్స్ వాటి యొక్క ప్రాముఖ్యత, ఎంప్లాయిమెంట్ అవకాశాలు ఎలా ఉన్నాయి, జాబ్ సెలక్షన్ తర్వాత సెలెక్ట్ అయిన ట్రైనీస్ కంపెనీస్ నందు ఎలా ఉండాలి అనే విషయాలు గురించి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి హారిక సొగంది వివరించారు. ఐటిఐలో ఉన్న వివిధ ట్రేడ్స్, వాటి యొక్క ప్రాముఖ్యత ఎంప్లాయిమెంట్ అవకాశాలు ఎలా ఉన్నాయి, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గురించి గూడవల్లి ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.శ్యాంప్రసాద్ వివరించారు.

మాజీ సీఎం రోశయ్య 91వ జయంతి

విశాలాంధ్ర - వేమూరు : దివంగత ఉమ్మడిఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొనిజేటి రోశయ్య 91వ జయంతిని స్వగ్రామమైన వేమూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమూరు మెయిన్‌రోడ్‌లో రోశయ్య విగ్రహానికి, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గల రోశయ్య విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కొణిజేటి రోశయ్య ఈ ప్రాంత అభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జయంతిని పురస్కరించుకుని మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరు గాంధీ, తాళ్లూరు శ్రీనివాసరావు, కొలిపాకుల శివశంకర్, బాదం సుబ్బయ్య, కొల్లిపర శ్రీరామ్మూర్తి, పిచ్చి రాజు, నేరెళ్ల సుబ్బారావు, చేబ్రోలు శివప్రసాద్, సాదు శ్రీనివాసరావు, దుంప గణేష్, నంబూరు మల్లి, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విప్లవవీరుడు అల్లూరి జయంతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భారత స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. అల్లూరి జయంతి సందర్భంగా సూర్యలంక రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు కకర్లమూడి భాస్కర్ రాజు, క్షత్రియ సేవా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి వేడుకలకు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో విప్లవ జ్యోతులు రగిలించి, బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో అలుపెరగని పోరాటం చేశారన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం జరిపి మన్యం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. సైనిక వ్యూహాలు అమలు చేస్తూ పెద్ద ఎత్తున గిరిజన బిడ్డలను సైనికులుగా తీర్చిదిద్ది స్వాతంత్ర పోరాటంలో వారిని భాగస్వాములుగా చేశారన్నారు. క్షత్రియ సేవా సంఘం సభ్యులు, ఆనంద్‌రాజు, తెలుగుదేశం నాయకులు కళ్లం హరనాథ్ రెడ్డి, గోలపల శ్రీనివాసరావు, అంజినేష్, శేషు క్రిష్ణ,బాలాజీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌గా ఐదుగురికి పదోన్నతి

అభినందించిన ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లాలో నూతనంగా పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. జిల్లాలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీనివాసరావు, బి.సీతారామిరెడ్డి, డి.చిరంజీవి, యు.ప్రసాద్‌రావు, ఎమ్.రవి నాగేంద్రబాబులు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందటంతో ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి పొందడం ద్వారా పెరిగిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో వ్యవహరించాలన్నారు. పోలీస్ శాఖలో సంయమనంతో వ్యవహరించడం అత్యంత కీలకమని సూచించారు. పోలీస్‌శాఖ గౌరవం పెరిగేలా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల నుండి మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పింగళి వెంకయ్య వర్ధంతి సందర్భంగా రైల్వేస్టేషన్ రోడ్డులో ఆయన విగ్రహానికి అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ పతాకానికి రూపాకల్పన చేసిన మహనుభావుడు జాతీయ జెండా కీర్తి ఖండాతరాలకు తెలుగు జాతి ఇనుమడింపచేశారని కొనియాడారు. కార్యక్రమంలో భోగి రామారావు తదితరులు పాల్గొన్నారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా సంఖ్య - FEDONLSTL0502726 **1. ఎం/ఎస్. ఆదేశిప్ ప్యాకింగ్ సొల్యూషన్స్ (రుణగ్రహీత) దానికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న జి.నాగేంద్రబాబు,** హెచ్.నం. 8-11-9, తోటవారి పాలెం, ఈపూరుపాలెం గ్రామం, చీరాల మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523 166 **2. శ్రీ గంగిశెట్టి నాగేంద్రబాబు తండ్రి అజయ్‌బాబు గంగిశెట్టి (సహ-రుణగ్రహీత)** హెచ్.నం.3-77/ఎ, తోటవారి పాలెం, 3వ వార్డు, పెదపాలెం, ఈపూరుపాలెం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523166. **3. శ్రీమతి తాడి కిరణ్మయి తండ్రి శ్రీరామమూర్తి (సహ-రుణగ్రహీత),** హెచ్.నం.3-77/ఎ, తోటవారి పాలెం, 3వ వార్డు, పెదపాలెం, ఈపూరుపాలెం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523166 మరియు ఎస్.నం.497/1, బ్లాక్ నం.3, డి.నం.3-99ఎ, ఈపూరుపాలెం శివారు, తోటవారిపాలెం గ్రామం, చీరాల మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523166.	ఆంధ్రప్రదేశ్-523 166, పాత ప్రకాశం జిల్లా, కొత్త బాపట్ల జిల్లా చీరాల మండలం, ఈపూరుపాలెం శివారు & గ్రామం, తోటవారిపాలెం యొక్క అసెస్‌మెంట్ నం.196, ఈపూరుపాలెం గ్రామ సర్వే నం. 497/1 (డి.నం.3-99/ఎ)లో 221.9 చదరపు గజాలు లేదా 185.5 చదరపు మీటర్ల విస్తీర్ణపు కొలత భూమి మరియు 700 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం యొక్క అస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: గోల్కారం పున్నయ్య స్థలం, దక్షిణం: పాపనసాయి రాకేష్ స్థలం, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: గంగిశెట్టి సత్యనారాయణ స్థలం. **శ్రీ గంగిశెట్టి నాగేంద్రబాబు సొంత ఆస్తి**	**తేదీ: 03.07.2024** తేదీ: 03.07.2024 నాటికి రూ.21,51,296/- (ఇరవై ఒక్క లక్షల యాభై ఒక్కవేల రెండు వందల తొంభైఆరు రూపాయలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ:** **04-06-2024**

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది. ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్దీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంటి మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

ప్రదేశము : ప్రకాశం
తేదీ : 05/07/2024

సం/- అధీకృత అధికారి
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

అల్లూరి జీవితం యువతకు ఆదర్శం

అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : అల్లూరి సీతారామ రాజు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ గారు తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, మన్యం ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటాన్ని సాగించిన భారతీయ విప్లవకారుడని, అతని వీరోచిత సాహసకృత్యాలకు స్థానిక ప్రజలు అతనికి మన్యం వీరుడు, అగ్గి పిడుగు అనే బిరుదులను ఇచ్చారన్నారు. బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ వారికి కంటిమీద కునుకు లేకుండా చేసినాడన్నారు. విప్లవాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను హింసిస్తుండడంతో, ప్రాణత్యాగానికి సిద్ధపడి 1924 మే7న విశాఖ పట్నం జిల్లా మంప గ్రామానికి సమీపాన లొంగిపోయి ఆంగ్లేయుల తూటాలకు తుదిశ్వాస విడిచి శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారని తెలిపారు. వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాస్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, సిఐ శ్రీనివాస రెడ్డి, ఇతర అధికారులు, డి.పి.ఓ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి జయంతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా బాపట్ల బీమవారిపాలెంలోని రంగా విగ్రహానికి ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ పూలమాలలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వంగవీటి మోహనరంగా అభిమానులతో కలిసి ఎంఎల్ఏ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి పేదల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి వంగవీటి మోహనరంగా పేర్కొన్నారు. నేటికీ కులమతాలకు అతీతంగా ఆయన జయంతి వేడుకలు చేసుకోవడం అందరు గర్వించదగిన విషయం అన్నారు. బాపట్ల కాపు సేవ సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాష్ రావు,టిడిపి పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ జిట్టా ప్రమీల రాణి, మాదసాని బాలాజీ, కాపు సేవా సంఘం ఉపాధ్యక్షులు ఇనపగుళ్ళ రంగారావు,కాపు సేవా సంఘం జనరల్ సెక్రటరీ కొటికలపూడి సురేష్, రౌతు రామాంజనేయులు, లక్కాకుల వెంకట్రావు, జన సైనికులు కారుమూరి అంజినేష్, కర్లపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ, చిలకల సురేంద్ర, అంకిరెడ్డి రవికుమార్, గిరిజారాణి, కత్తి నాగలక్ష్మి, ఎన్డీఏ కూటమి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో అల్లూరి జయంతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆదివాసీల సాంప్రదాయ పోడు వ్యవసాయాన్ని నిరోధించిన బ్రిటిష్ పాలనకు ఎదురొడ్డి నిలిచి, గిరిజనుల జీవన విధానానికి అవరోధం కలగకుండా సమర శంఖం పూరించిన అల్లూరి సీతారామరాజు ఆదర్శనీయుడని బాపట్ల వ్యవసాయ కళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ డా. ఎస్.ఆర్.కోటేశ్వరరావు తెలిపారు. అల్లూరి జయంతి సందర్భంగా కళాశాలలో గురువారం చిత్రపటానికి నివాళులర్పించారు. జాతీయ సేవ పథకం అధికారులైన డాక్టర్ కె. శ్రీనివాస్, డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ లీకై వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె - నిజాంపట్నంరోడ్‌లోని ఒక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో ప్రమాదవశాత్తు గ్యాస్ మంటలు వ్యాపించి యజమాని సిహెచ్ అనిల్ అనే వ్యక్తికి శరీరం బాగా కాలి గాయాలైనట్లు రేపల్లె అగ్నిమాపక శాఖ ఇన్చార్జి ఫైర్ ఆఫీసర్ సాంబశివరావు తెలిపారు. గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించడంతో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లేటప్పటికే నిర్వాహకులే మంటలను అదుపు చేసినట్లు తెలిపారు. తీవ్ర గాయాలకు లోనైనా అనిల్ రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు.

ఏసుదాసుకు ఎస్టీయూ ఘన సన్మానం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని ఎంవిరాజుపాలెంలో ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సొంగా ఏసుదాస్‌ను ఎస్టీయూ జిల్లా శాఖ ఘనంగా సన్మానించారు. గురువారం పాఠశాలలో ఏసుదాసుకు పూలమాలలు దృశాలువాలతో ఘనంగా సన్మానాచారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్లు మాట్లాడుతూ ఏసుదాస్ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారన్నారు. సమయపాలన విషయంలో ఏసుదాస్ ఆదర్శప్రాయులని అని ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి బొంత వెంకటే శ్వర్లు, అదనపు ప్రధాన కార్యదర్శి ఎన్‌బి సుభాని, ఉపాధ్యాయవాణి కన్వీనర్ పీ.వి నాగరాజు, జిల్లా కార్యదర్శి బి.నాగరాజు, మండల విద్యాశాఖ అధికా రులు మనోరంజని, విజయశ్రీ, మండల ఎస్టీయూ అధ్యక్షులు గుడారంకయ్య, ప్రధాన కార్యదర్శి ఓ.శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శి బి.సుబ్బారావు, పరిశుద్ధరావు, సంగీత బాబు, ఆదినారాయణ, ఎన్.సుబ్బారావు, రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

వరి రకాలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - పర్చూరు : బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు చెరుకూరు గ్రామంలో వరి రకాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.మురళీధర్ నాయక్, డాక్టర్ జే.రాధాకృష్ణ, డాక్టర్ ఎం.ఉషా పాల్గొన్నారు. చిరు సంచుల ప్రదర్శనలో భాగంగా చెరుకూరు గ్రామ రైతులకు బిపిటి -3082 మరియు బిపిటి-2782 (భవతి) రకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ రకాలు బిపిటి -5204 రకానికి ప్రత్యామ్నాయంగా ఇవ్వడం జరిగింది. కొత్త రకాలైన బిపిటి - 3082 చెక్ రకమైన బిపిటి - 2782 రకాలు పురుగులు మరియు తెగుళ్ళని తట్టుకొని 140-145 రోజుల కాలపరిమితి కలిగిన రకాలుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు - జీ నాగబాబు, స్థానిక రైతులు దాసరి రామకృష్ణ, దాసరి సురేష్, పాలేటి రామరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : మన్యం వీరుడు, విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం రేపల్లె రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో సిబ్బంది, ఉద్యోగులు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పోరాట ప్రతిమ స్వాతంత్ర సమరయోధుడిగా మన్యం వీరుడుగా సీతారామరాజు సేవలు మరువలేనివని ఈ సందర్భంగా సీతారామరాజును స్మరించుకుంటూ ఆర్డిఓ కార్యాలయంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బి విజయేందర్ రావు, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, లావణ్య, శరత్ ప్రకాష్, ప్రసాద్, కోటయ్య పాల్గొన్నారు.

బల్లికురవలో : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం తాసిల్దార్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సుభద్ర మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులపై పోరాడిన స్వతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు ప్రతి ఒక్కరికి స్పూర్తి అన్నారు. ప్రతి ఒక్కరూ అల్లూరి పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. అల్లూరి సీతారామరాజు స్వతంత్ర సమరయోధుడిగా మన్యం వీరుడుగా ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడు రోశయ్య

విశాలాంధ్ర - చీరాల : రాజకీయ చరిత్రలో మచ్చలేని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది కొణిజేటి రోశయ్య మాత్రమేనని, రోశయ్య చీరాల నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించి ఆర్థికమంత్రిగా పనిచేశారని రోశయ్య హయాంలో చీరాలను మోడల్ టౌన్‌గా అభివృద్ధి చేశారని చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు.గురువారం మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 91వ జయంతి సందర్భంగా చీరాల మున్సిపాలిటీ పరిధిలోని ఎం.జి.సి క్లాత్ మార్కెట్ ఆవరణలో గల రోశయ్య కాంస్య విగ్రహానికి చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య తన సమకాలికుడని, ఆయన ఎక్కువ ముఖ్యమంత్రుల క్యాబినెట్‌లో మంత్రి పదవి చేశాడన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పలు పదవులలో పని చేశారన్నారు. చివరలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చేశారని, అనంతరం తమిళనాడు గవర్నర్‌గా కూడా పని చేశారన్నారు. శాసన సభ్యులుగా రోశయ్య చీరాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కో ఆప్షన్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు ఎంజీసీ క్లాత్ మార్కెట్ ప్రెసిడెంట్ వేముల చంద్రశేఖరరావు, పోలిశెట్టి వేణుగోపాల్, కోట శ్రీమన్నారాయణ, తాతా కుమారస్వామి, రవి పార్సెల్ అధినేత తిరువీధుల రవి, చారుగుండ్ల గురు ప్రసాద్, చేబ్రోలు బాబాజీరావు, బొంబే సురేష్, శ్రీరామ్ సురేష్, పలివేటి సతీష్, పల్లపోతు సుబ్బయ్య గుప్తా, పూర్ణ, నూనె సుబ్బారావు, చిన్ని లీల, అరవపల్లి లీల,మాదల మురళి, వాసవి సత్యం, మున్నలూరి రామారావు, గుర్రం రాఘవ, బద్రి, మూర్తి, కౌన్సిలర్లు, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకర్ రావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, అమరా శివ,అమరా సురేష్, చెవిటి బాలు, కరణం, కొణిజేటి రోశయ్య అభిమానులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - అద్దంకి : పరిశుభ్రంగా ఉండడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని మండల విద్యాశాఖాధికారి బూదాటి సుధాకరరావు విద్యార్థులకు సూచించారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డయేరియా వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ సుధాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆహారం తీసుకుని పరిశుభ్రంగా ఉన్నప్పుడు వ్యాధులు దరి చేరవన్నారు. చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి అక దమిక్ అంశాలలో తగిన సూచనలు చేశారు. ఉపాధ్యాయుల పనితీరు డైరీలను పరిశీలించి ఎంఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు పుణ్యవతి. రామకృష్ణ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - పర్చూరు : రైతుల సంక్షేమానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో గురువారం వ్యవసాయ, ఉద్యానవన అధికారులతో ఏలూరి సమీక్ష నిర్వహించారు. ఏలూరి మాట్లాడుతూ గ్రామాలలో రైతులకు అందుబాటులో అధికారుల సేవలు ఉండాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు సకాలంలో పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కౌలు రైతు కార్డుల నమోదు, రైతులకు ప్రభుత్వ రాయితీ పథకాలపై అవగాహన కలిగించాలని ఏలూరి తెలిపారు. సమావేశంలో పర్చూరు ఏడీఏ నాగభైరు మోహనరావు, మార్టూరు ఏడీఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారులు రామ్మోహనరెడ్డి, ఆదినారాయణ చౌదరి, వేణుగోపాల్, కిరణ్‌కుమార్, సుధీర్‌బాబు, ఉద్యానవన అధికారులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పురపాలక సంఘంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బిఎస్ఎన్ శేషాద్రి గురువారం సాయంత్రం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రైన్లు, నాలాస్, క్లీనింగ్ కోసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశములు జారీ చేయడమైనదని అందుకు అనుగుణంగా మున్సిపల్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. కంట్రోల్ రూమ్ మొబైల్ నెంబర్ 9849907296, 9154200435 నెంబర్లలో సంప్రదించవలసిందిగా కమిషనర్ కోరారు. పుర ప్రజలు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమస్యలను తెలియజేయ వలసిందిగా కమిషనర్ కోరారు.

మహావీరుడు అల్లూరి సీతారామరాజు

విశాలాంధ్ర - చీరాల : ప్రజా సమస్యలపై పోరాడుతూ బ్రిటీష్ పాలకులకు ఎదురెళ్లి తన ప్రాణాలు సైతం అర్పించిన మహా వీరుడు అల్లూరి సీతారామరాజు అని చీరాల శాఖ గ్రంథ పాలకురాలు ధనమ్మ అన్నారు. గురువారం చీరాల శాఖాగ్రంథాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్వసెట్టి సుబ్బరామయ్య మాట్లాడుతూ మన ఆంధ్ర రాష్ట్రంలో తెల్లదొరలతో ఎదురొడ్డి పోరాడిన వారిలో అగ్రగణ్యుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. మన్యంలోని గిరిజన ప్రజలపై బ్రిటీష్ పాలకుల అరాచకాలను తొలగించడానికి పోరాడి స్వచ్ఛందంగా బ్రిటీష్ వారి చేతిలో మరణించాడని అన్నారు. జి.హరిప్రసాద్ మాట్లాడుతూ సాయుధ పోరాటానికి గిరిజన ప్రజలతో మమేకమై నిర్వహించడం ప్రజల కోసం ఆయన ప్రాణాలను త్యజించడం సీతారామరాజు గొప్పతనాన్ని తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కడవర్తి చంద్రశేఖర్ రైల్వే అభివృద్ధి కమిటి మెంబర్, డి.ధనమ్మ, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అల్లూరికి ఘన నివాళి

స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణాలు పెట్టిన అల్లూరి

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : స్వాతంత్ర్యోద్యమానికి అల్లూరి సీతారామరాజు రాష్ట్రంలో బీజాలు వేశారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. స్థానికంగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామ రాజు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో జన్మించిన అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి చరిత్రలో నిలిచి పోయారన్నారు. ప్రజా ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకుడు జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి జె రాజదిబోరా, కలెక్టరేట్ ఏవో లక్ష్మీకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొండయ్యకు కౌన్సిలర్ల మద్దతు

విశాలాంధ్ర - చీరాల : వైసీపీ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు చీరాల శాసనసభ్యులు మాలకొండయ్యను కలసి బుధవారం సాయంత్రం మద్దతు పలికారు. బుధవారం సాయంత్రం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో చీరాల పట్టణ పురపాల సంఘ కౌన్సిలర్లు వైసీపీ పార్టీ నుంచి 7 గురు ఇండిపెండెంట్ కౌన్సిలర్లు 4 గురు మొత్తం 11 మంది మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ అభివృద్ధికి నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరు మాల కొండయ్య సమక్షంలో పార్టీలో టీడీపీలో చేరామని, నియోజకవర్గ అభివృద్ధి కోసం మేమంతా శాసనసభ్యునితో కలిసి పనిచేసి మా వార్డుల అభివృద్ధికి మేమందరం కలిసి కట్టుగా పని చేస్తామన్నారు. ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ కౌన్సిలర్లందరి సహకారంతో చీరాల నియోజకవర్గంలో మంచి పాలన అందించడానికి నా వంతు సహకారం అందిస్తానన్నారు. కొండయ్యకు మద్దతు తెలిపిన వారిలో 2 వార్డు యండ్రపాటి కెజియా 3వ వార్డు తలుకూరి యానాధరావు 8వవార్డు షేక్ షాహిదా, 9వ వార్డు మల్లెల లలిత రాజశేఖర్ 14వ వార్డు చుక్క నాగలక్ష్మి, 19వవార్డు మించాల సాంబశివరావు, 23వ వార్డు అప్పల అరుణ, 24వవార్డు ఈసర్ల సుజాత, 26వ వార్డు ఉప్పులేటి శోభనారెడ్డి, 27వ వార్డు వండ్లూరి శిరీష, 31వవార్డు సల్లూరి సత్యానందం ఉన్నారు.

రేపల్లెలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

విశాలాంధ్ర - రేపల్లె : నీట్ పేపర్ లీకేజి, ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు లాంటి ఘటనలు జరిగితే సహించేది లేదంటూ దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన విద్యాసంస్థలు బంద్ రేపల్లెలో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ రేపల్లె పట్టణం మండలంలో ప్రైవేట్,ప్రభుత్వ విద్యసంస్థలుని ఎస్ఎఫ్ఐ నేతలు వెళ్ళి మూసి వేయించారు. చాలా చోట్ల ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా శెలవులు ప్రకటించి సహకరించారు. ఎస్ఎఫ్ఐ రేపల్లె పట్టణ కార్యదర్శి ఎం.సూర్య ప్రకాష్ డివిజన్ ఉపాధ్యక్షులు వై.నవీన్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న దని, నీట్ పేపర్ లీకేజి వల్ల వైద్యవిద్యార్థులు భవిషత్ నష్టపోయిందని, అదేవిధంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగంలో విద్యా సంస్థలని మూసివేసి ప్రవేటీకరిస్తు ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీలు, స్కూల్స్‌ని ప్రోత్సహించటం సిగ్గుచేటు అన్నారు. ఈ 2 సంవత్సరాల కాలంలో సుమారు 61వేల పాఠశాలను మూసివేసి ప్రభుత్వ విద్యా వ్యవస్థని దెబ్బతీశారన్నారు. వివిధ యూనివర్సిటీల్లో ప్రశ్నిస్తున్న విద్యార్థులపై పెడుతున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖామంత్రి రాజీనామా చేయాలని అన్నారు.

అదేవిధంగా రాష్ట్రస్థాయిలో విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. లేనిపక్షంలో భవిష్యత్‌లో దేశవ్యాపతంగా విద్యార్థి సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈ బంద్ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, హేమ నాగశ్రీ, ప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జేసీ చామకూరి శ్రీధర్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా జాయింట్ కలెక్టర్‌గా చామకూరి శ్రీధర్ ప్రజల మన్ననలను పొందారని సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి జేసీ శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్న సమయంలో ఆయన జిల్లా ప్రజలకి ఎన్నో సేవలు చేసారని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. కలెక్టర్‌గా పొంది బదిలీ అయ్యారని ఆయనత తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్ల చిన వెంకటేశ్వరరావు, కాంద్రు శరత్ కుమార్, కొమ్మనబోయిన ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం ఇన్‌చార్జి ఎంఈఓ-1గా సురేష్

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం మండల ఇంచార్జ్ ఎంఈఓ-1 గా సురేష్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంఈఓ-1 గా పని చేసిన కె.హరిబాబు ఇటీవల పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో ప్రస్తుతం రేపల్లె మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న సురేష్ నియమితులై ఇంచార్జ్ ఎంఈఓ-1 గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయు లందరి సహకారంతో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఇంచార్జ్ ఎంఈఓ-1 గా బాధ్యతలు చేపట్టిన సురేష్ కు ఎంఈఓ-2 శేషు గోపాలం, ఉపాధ్యాయ సంఘాలు, మండలంలోని ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.